467) పాడి

ప॥ అట్టయితే నాయంతర్యామివేలైతివయ్యా।మట్టుమీఱి ముక్తియాస మాననటవయ్యా॥

************************************************************************************************



************************************************************************************************

చ॥ పొలతులు లేరా భుమి భోగించ నే లేనా।కలకాల మింద్రియాలకాణాచి లేదా।
తొలి యీసంసారము లేదో నాకాంక్షలు లేవో।యెలమి నిన్ను గొలుచు టిందుకటవయ్యా॥

చ॥ ధరలో బసిడి లేదా తగిలి నాయాస లేదా।సిరులయజ్ఞానపుచీకటి లేదా।
అరయ జవులు లేవా అందుకో నాలికె లేదా।యిరవై నిన్ను గొలుచు టిందుకటవయ్యా॥

చ॥ అట్టె సర్వాపరాధి నపరాధా లెంచనేల।గట్టిరాళ్ళలో మలిగండ్లేరనేల।
నెట్టన శ్రీవేంకటేశ నిన్ను జూచి కావకుంటే।ఇట్టె నిన్ను గొలుచు టిందుకటవయ్యా॥